**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 6 ఏప్రిల్, 2022.**

## ముఖ్యమంత్రికి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ గురించి గుర్తు లేదా?

ఏప్రిల్ 5న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర సమస్యలపై ప్రధాని మోడీని కలిశారని పత్రికల్లో వచ్చింది. ప్రధాని మోడీని కలిసి ఇచ్చిన ఆరు అంశాలతో కూడిన వినతిపత్రంలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అంశం లేకపోవడం విచారకరం. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం సాగుతున్నది. ఝార్ఖండ్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన బొగ్గు గనులు రద్దు చేసి, ట్వంటీ ఫస్ట్ సెంచరీ అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించినట్లు వార్తలు వచ్చాయి. ఇటువంటి పరిస్థితుల్లో రూ.28 వేల కోట్ల టర్నోవర్ ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి మాట్లాడడం ఎంతో అవసరం. కానీ ఆయన ప్రధానితో మాట్లాడకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఈ అంశాన్ని ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నప్పటికీ గతంలో ప్రధాన మంత్రిని కలిసినప్పుడు కానీ, ఇప్పుడు కానీ ఈ రెండు సార్లు స్టీల్‌ప్లాంట్ అంశాన్ని లేవనెత్తకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకంలో అనుమానం కలిగిస్తోంది. ఎపిలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకించడంలో చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. అందుకని ఇకనైనా చొరవ తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని అఖిలపక్షాన్ని తీసుకువెళ్ళాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి